






రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

బుధవారం 22,మార్చి 2023 16పేజీలు


## సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకుపోదాం



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**షాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకుపోదామని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని మన్మర్రి గ్రామంలో పది గ్రామాల కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు చేయాలన్నారు. కేంద్రంలో బీజేపీ సహకరించకున్న సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు మాత్రం ఆపడం లేదన్నారు. ప్రజలు అందరూ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలు బీజేపీకి గుణపాఠం చెబుతారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చూడాలన్నారు. అర్హులైన పేదలందరికి డబల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామన్నారు. జాగా ఉంటే రూ.3లక్షలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షులు శ్రీరాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి,ఏఎంసీ మాజీ చైర్మెన్లు వెంకటయ్య, నక్క శ్రీనివాస్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ప్రగతిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ పనులను వేగవంతంగా చేపట్టి వచ్చే మూడు వారాలలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు.మంగళవారం డబుల్ బెడ్ రూమ్ పనుల పురోగతిపై జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,వికారాబాద్,తాండూర్ ఆర్డీవోలు, సంబంధిత మండలాల తహసీల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జిల్లాలో పురోగతిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ పనుల ప్రక్రియ పూర్తి చేసి ,లబ్ధిదారుల ఎంపికను స్థానిక శాసన సభ్యుల సహకారంతో పారదర్శకంగా,ఎలాంటి తప్పులు జరగకుండా తహసీల్దార్లు చేపట్టాలన్నారు. జిల్లాలోని దారూర్ మండలంలో -120 మర్పల్లిలో -120,యాలాల మండలం కూకట్‌లో 180,తాండూరు పట్టణంలో 401,పరిగిలో 180,కొడంగల్ -48 ,చౌడపూర్ మండలంలోని అడవి వెంకటపూర్‌లో 30 చిన్న చిన్న పనులు తప్ప అన్ని హంగులతో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.మిగిలి ఉన్న నీటి సౌకర్యం,విద్యుత్తు పనులను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని సూచించారు.లబ్ధిదారుల ఎంపికలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించి కొత్తగా దరఖాస్తులను స్వీకరించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలన్నారు.గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి సంబందితలకు రసీదులను అందజేయాలని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ కొరకు లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు సంబంధిత మండలాలలోని ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.స్థానిక శాసన సభ్యులు,ఆర్‌డిఓలతో సంప్రదించి వచ్చే సోమవారం నుండి వారం రోజుల పాటు దరఖాస్తుల స్వీకరణ ,మరో వారం రోజులలో విచారణ గావించి తుది జాబితా రూపొందించుటకు అట్టి నివేదికలను ఆర్డిఓల ద్వారా జిల్లా అదనపు కలెక్టర్‌కు పంపాలని సూచించారు.ఎంపికలో భాగంగా ముందుగా కాచ్చా గృహాలలో ఉండే ప్రతి పేదవారికి ప్రాధాన్యతను ఇచ్చి,మిగతా వారికి దరఖాస్తులు ఎక్కువగా వచ్చినట్లయితే లాటరీ పద్ధతిలో ఎంపికను చేపట్టాలన్నారు. తహసీల్దార్లు ఎంపిక ప్రక్రియలో భాగంగా ఎలాంటి తప్పులు జరగకుండా పూర్తి బాధ్యతతో పని చేయాలని సూచించారు.మున్సిపల్ పరిధిలో ప్రజల నుండి దరఖాస్తుల సేకరణ కొరకు ఒకే దగ్గర నుండి చేపట్టకుండా వేరు వేరుగా కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా దరఖాస్తులను స్వీకరించాలన్నారు.ఇట్టి ప్రక్రియ మూడు వారాలలో పూర్తి చేయాలని అన్నారు.అన్ని మండల కేంద్రాలలో ప్రజావాణి కార్యక్రమాన్ని పక్కగా నిర్వహించి ప్రజలకు నమ్మకం కల్పించాలని కలెక్టర్ అన్నారు.

చిన్ని చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించినట్లయితే ప్రజలు జిల్లా కేంద్రం వరకు రావలసిన అవసరం ఉండదన్నారు. ప్రజలు మండలాలు దాటి జిల్లా కేంద్రం వరకు రాకుండా తహసీల్దార్లు బాగు పనిచేసి ప్రజల సమ స్యలను అక్కడికకక్డే పరిష్కరించాలని సూచించారు. మీసేవ కేంద్రాలను సక్రమంగా వినియోగించుకొని రైతులకు సహకరించి వారికి పాస్ బుక్కులు, రైతు బంధు అందే విధంగా చూడాలన్నారు.ధరణి విష యంలో ప్రజలకు అవగాహన కల్పించి ఎప్పటికప్పు డు సమస్యలను పరిష్కరించినట్లయితే ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు.దాదాపు అన్ని ధరణి సమస్యలు మండల పరిధిలోని పరిష్కారం కావాలని అన్నారు. గ్రామాలలో వీఆర్ఏలు ప్రతి ఒక్కరు పని చేయాల్సిందేనని,పని చేయని వీఆర్ఏలకు జీతాలు చెల్లించడం జరగరాదన్నారు.

పనిచేసే వారికి,అనారో గ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి ఎట్టి పరిస్థితుల లో జీతాలు ఆపకూడదన్నారు.ఇందులో పూర్తి బాధ్య త తహసీల్దార్లదే అని సూచించారు.

## బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో ఒకే వ్యక్తిపై 38 ఖాతాలు !

- 38 బ్యాంకు అకౌంట్లలో, వాడుకలో 12 అకౌంట్లు
- సిబిల్ స్కోరు పడిపోతే తనకు ఇంటి రుణం ఇచ్చెదెవరు ?
- పోలీసుల,బ్యాంకు అధికారుల ముందు బాధితుడి ఆందోళన !

**పెద్దేముల్, మార్చి 21, ప్రభాతవార్త:**
ఒక అకౌంటు ఓపేన్ చేయాలంటే ఎన్నో తిరఖాసులు పెట్టె బ్యాంకు అధికారులు, వారి నిర్లక్షంతో ఒకే వ్యక్తిపై ఏకంగా 38 ఖాతాలు తెరిచి ఖాతాదారుడికి పగటి పూటే చుక్కలు చూయించిన సంఘటన పెద్దేముల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.అయితే ఒకే పేరు గల ఇద్దరు వ్యక్తుల ఖాతాలు ఉండటంతో బ్యాంకు అధికారులు తికమక పడ్డారు. వివరాల ప్రకారం... పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన మంగలి అనంతయ్య తన వృత్తిరిత్యా మంగలి పనిచేసుకుంటు జీవనం సాగించెవారు. అయితే ఇటివల చేపట్టిన నూతన ఇంటి నిర్మాణం పనులు సగం వరకు పూర్తయ్యాయి. మిగతా పనులు పూర్తి చేసేందుకు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రుణం కోసం వెళ్ళగా తక్కువ రుణం మంజూరు చేస్తామని చెప్పడంతో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఐఐఎఫ్ఎల్ బ్యాంకులో రుణం మంజూరు చేయాలని ధరఖాస్తు పెట్టుకున్నారు. దీంతో బ్యాంకు అధికారులు రుణ ప్రక్రియను ప్రారంభించగా మంగలి అనంతయ్య పేరిట 38 అకౌంట్లు ఉన్నాయని, అందులో 26 క్లోజ్ అయి 12 వాడుకలో ఉండటమే కాకుండా ద్విచక్ర వాహనంపై రూ. 1లక్షా రుణం తీసుకున్నట్లు అధికారులు చెప్పడంతో కంగుతున్న భాధితుడు పోలీసులను అశ్రయించాడు. అయితే ఇట్టి విషయాన్ని పెద్దేముల్ ఎస్ఐ అన్వేష్‌రెడ్డిని వివరణ కోరగా పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన మంగలి అనంతయ్య స్థానిక పోలిస్‌స్టేషన్ పిర్యాదు చేయగా,అనంతయ్యను



మంగలి అనంతయ్య దంపతులు (ఫైల్)

వికారాబాద్ సిఐ దగ్గరకు పంపించి బ్యాంకు మేనేజర్‌తో విచారణ చేపట్టాలని చెప్పినట్లు చెప్పారు. విచారణలో బాగంగా మంగలి అనంతయ్య మాదిరిగా అదే పేరు గల వ్యక్తి వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్ మండలం పులిమద్ది గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. అయితే అట్టి ఖాతాలు తమ వేనని మూడు రోజులలో వాటిని క్లోజ్ చేసుకుంటామని పులిమద్ది మంగలి అనంతయ్య సిఐ ముందు ఒప్పుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అయితే పెద్దేముల్ గ్రామానికి చెందిన మంగలి అనంతయ్య పాన్‌కార్డు, రేషన్‌కార్డు పులిమద్ది గ్రామానికి చెందిన మంగలి అనంతయ్య ఓటర్ ఐడి కార్డు, ఆధార్‌కార్డు అటాచ్ కావడంతో 38 ఖాతాలు తెరిచినట్లు విచారణలో తెలిసింది. అయితే ఇది ఇలా ఉండగా తనకు తెలియకుండా తన పేరిట 38 ఖాతాలు తెరిచి అందులో రుణం తీసుకోవడంతో తన సిబిల్ స్కోర్ పడిపోతే తనకు ఇంటి రుణం ఇచ్చెదెవరని భాధితుడు ప్రశ్నిస్తున్నాడు, బ్యాంకు అధికారులు ఖాతాలు తెరిచారు, సదరు వ్యక్తి క్లోజ్ చేసుకుంటున్నాడని చెబుతున్నారు అందరు సరే మరి తన పరిస్థితి ఏందని, అందుకు భాధ్యులెవరని భాధితుడు ఆందోళన వ్యక్తంచేస్తున్నాడు.

## జాతీయ రహదారి విస్తరణ పనులు

# త్వరగా పూర్తి చేయాలి

**మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 21, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లాలో బోయిన్‌పల్లి నుంచి మెదక్ జిల్లా శివారులోని కాళ్లకల్ వరకు విస్తరిస్తున్న 27కిలోమీటర్ల జాతీయ రహదారి ఆరులైన్ల పనులను త్వరగా పూర్తి చేయటానికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారి విస్తర్ణ పనులపై పూర్తి కోసం సమీక్షా సమావేశంను కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జాతీయ రహదారి విస్తరణ పనులు నాణ్యతగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ విషయంలో తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు విస్తరణ పనులకు ఎలాంటి ఇబ్బందులు లేనందున త్వరగా పూర్తిచేసేలా చూడాలన్నారు. ప్రస్తుత పనులు ఏ స్థాయిలో ఉన్నాయనే విషయంపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో మళ్లీ సమీక్షా సమావేశం ఉంటుందని పనుల పురోగతిపై సమగ్ర వివరణతో హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. పనులు జరుగుతున్న సమయంలో తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు పరిశీలించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ లింగ్యానాయక్, ఆర్డీవోలు రవి, మల్లయ్య, ఏసిపి రామలింగరాజు, పోలీస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, పాల్గొన్న జిల్లా అధికారులు,తదితరులు













## నందిగామలో వేగవంతంగా రహదారి విస్తరణ పనులు

-చక చక సాగుతున్న సిసి రోడ్డు నిర్మాణాలు



సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,తదితరులు

**నందిగామ మార్చి21,ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నందిగామతో పాటు హామ్లెట్స్ గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.మంగళవారం నందిగామ గ్రామపంచాయతీలోని 5,6,7,8,9 వార్డులో రహదారి విస్తరణ పనులు చేపట్టి సిమెంట్ రోడునడ నిర్మాణ పనులను చేపట్టారు.ఈ నేపథ్యంలో కాలనీలో వాహనాల రాకపోకలకు ఆసౌకర్యం కల్గకుండా రోడునడ విస్తరణ పనులను వేగవంతం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....కాలనీల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తున్న ప్రజలను అభినందించారు.శోభాకృత్ నామ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.శోభాకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరికి శుభాలు జరగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నగళ్ల సంజీవ,తుప్పుడు కిష్టయ్య,ఎపూరి కృష్ణ,తుపుడు శ్యామయ్య,చెన్నగళ్ల నర్సింహ్మా,కోరని రమేష్,లైన్‌మెన్ సత్తయ్య,పాల్గొన్నారు.

## రాజ్యాధికారం కోసం ముదిరాజ్‌లు ఏకం కావాలి

-అంతిరెడ్డిగూడ,బుగ్గోనిగూడ గ్రామ కమిటీలు ఏకగ్రీవం

**నందిగామ మార్చి21,ప్రభాతవార్త :**

హక్కుల సాధన కోసం ,రాజ్యాధికారం కోసం ముదిరాజ్‌లంతా ఏకం కావాలని నందిగామ మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు మేకం రాజు ముదిరాజ్ పిలుపునిచ్చారు.మంగళవారం నందిగామ మండలం బుగ్గోని గూడ,అంతిరెడ్డిగూడ,గ్రామాల్లో గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బుగ్గోని గూడ ముదిరాజ్ మహాసభ గ్రామ కమిటీ అధ్యక్షుడుగా బుగ్గ మల్లేష్,ఉపాధ్యక్షులుగా బండి శంకర్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శిగా రాగులపల్లి పాండు ముదిరాజ్,కోశాధికారిగా బుగ్గ వెంకటయ్య,కార్యదర్శి బుగ్గ రమేష్,యూత్ అధ్యక్షుడిగా బుగ్గ శివశంకర్,ఉపాధ్యక్షుడిగా బుగ్గ అంజయ్య ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి బుగ్గ ప్రవీణ్ ,కోశాధికారిగాఅశోక్,కార్యదర్శిగా బుగ్గ సత్తయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**అంతిరెడ్డిగూడ అధ్యక్షుడిగా గడ్డల శ్రీశైలం**

అంతిరెడ్డిగూడ ముదిరాజ్ మహాసభ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గడ్డల శ్రీశైలంను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా గుండాల అంజనేయులు,ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్,కోశాధికారి గడ్డల రమేష్,కార్యదర్శి నీరటి ప్రవీణ్ కుమార్ ముదిరాజ్‌లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.



బుగ్గోనిగూడ ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ ఎన్నికల్లో ఎన్నికైన సభ్యులు

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ప్రజాప్రతినిధులకు ఆహ్వానం



**తలకొండపల్లి మార్చి21,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని సంఘయిపల్లి గ్రామంలో ఏప్రిల్ 2న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.కావున మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ గోరటి వెంకన్న,గోలి శ్రీనివాస్ రెడ్డిలను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా పలువురు కలిసి ఆహ్వానం అందజేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే జ్ఞాన గ్రంథాలయం కోఆర్డినేటర్ జి.సుధాకర్,టిపిఎస్‌జెఎసి,హ్యూమన్ రైట్స్ క్లబ్ ఆర్గనైజర్ కొమ్ము తిరుపతి,వంకెశ్వరం,భీమయ్య,సంపత్,తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



**తలకొండపల్లి మార్చి21,ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పేర్కొన్నారు.బుదవారం తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామ పంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కంటి వెలుగు పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ,ఉప సర్పంచ్ ఎన్‌ఎం సునీత,వార్డు సభ్యులు మంగ గోవర్ధన్,సరిత జంగయ్య, నాగయ్య,ఆశావర్కర్లు,బీఆర్ఎస్ గ్రామ ప్రెసిడెంట్ అశోక్,శ్రీధర్, గోవర్ధన్, సంజీవ, గోపాల్,షేకర్ రెడ్డి,సుదాకర్,సాయి ,గ్రామస్థులు పాల్గొన్నారు.







## క్రీడలు స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలి

**కడ్తాల్,మార్చి 21 ప్రభాతవార్త :** క్రీడలు స్నేహపూర్వకంగా సోదర భావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,శారీరక ధారుధ్యాన్ని పెంపొందిస్తాయని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా నైపుణ్యంతో ఆడి జిల్లా, రాష్ట్రస్థాయి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని కోరారు. మంగళవారం కడ్తాల్ మండలం చరికొండ గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్న చరికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను క్రీడాకారులతో కలసి క్రికెట్ ఆడి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ యువతకు అన్నిరంగాల లో అండగా ఉంటానని ఎల్లవేళలా సహాయ సహకారాలు, గ్రామపెద్దలు క్రీడాకారులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# స్వార్థ రాజకీయాల కోసం సామాన్యులను బలిచేయవద్దు : సంజీవరెడ్డి

**బోడుప్పల్, మార్చి 21 (ప్రభాతవార్త):** రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం వక్ఫ్‌బోర్డు సమస్య ఎదుర్కొంటున్న సామాన్య ప్రజలను బలిచేయవద్దని బిఆర్ ఎస్ బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి విపక్షాలకు హితవు పలికారు. వక్ఫ్‌బోర్డు సమస్యను ఎదుర్కొంటున్న మారుతీనగర్, వెస్ట్ మారుతీనగర్, మన్‌సాని కాలనీ ఫేజ్ 1, 2, 3 అనఘాపురి కాలనీ, ఎన్ఐఎన్ కాలనీ, రాజలింగం కాలనీ ఫేజ్ 3 బాధితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ భూముల సమస్య పరిష్కారానికి స్థానిక శాసన సభ్యుడు, రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి అనేక పర్యాయాలు సంబంధిత అధికారుల దృష్టి తీసుకెళ్లారని తెలిపారు. సమస్య పరిష్కారానికి బిఆర్ఎస్ పార్టీ గత రెండు సంవత్సరాల నుండి కృషి చేస్తుందని తెలిపారు. త్వరలోనే మంత్రి మల్లారెడ్డి నేతృత్వంలో మంత్రి కేటిఆర్, ముఖ్యమంత్రి కేసీఆర్‌లను కలసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ బాధితులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కానీ కొంత మంది స్వార్థం కోసం జెఎసి ఏర్పాటు చేసి దీక్షల పేరుతో రాజకీయం చేస్తున్నారనివిమర్శించారు. బాధితులను రెచ్చగొట్టి సమస్యను జఠిలం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల క్రిష్ణ, సహకార బ్యాంకు డైరెక్టర్ జడిగె రమేష్ యాదవ్, కార్పోరేటర్ చీరాల నర్సింహ్మా, పెంటారెడ్డి కాలనీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మారుతీనగర్ అధ్యక్షుడు సత్యశీలారెడ్డి, వెస్ట్ మారుతీనగర్ అధ్యక్షుడు యాదగిరి, రాజలింగం ఫేజ్ 3అధ్యక్షుడు సందీప్‌రావు, మన్‌సాని కాలనీ అధ్యక్షుడు శివప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు ఏనుగు ప్రతాప్‌రెడ్డి, ఉప్పరి విజయ్, పులకండ్ల కీర్తన్‌రెడ్డి, మోతె రాజు, చిన్నింగళ్ల సంతోష్, వివిధ కాలనీల ప్రతినిధులు దీటి గణేష్, నర్సిరెడ్డి, సత్యంరెడ్డి, మహేష్ దూబె తదితరులు పాల్గొన్నారు.



బోడుప్పల్ వక్ఫ్‌బోర్డు బాధితుల సమావేశంలో మాట్లాడుతన్న బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు

# కడ్తాల్ మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడిగా బొల్గం నరేష్ గౌడ్

**కడ్తాల్,మార్చి 21 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షులుగా బల్గం నరేష్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ కల్వకుర్తి నియోజకర్గ ఇంఛార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొల్గం నరేష్‌గౌడ్‌తో పాటు మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటి అధ్యక్షులు నరేష్‌గౌడ్, కమిటి సభ్యులకు సభ్యులను అర్జున్‌రెడ్డి నియామక పత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

# శోభాకృత్ నామ సంవత్సరంలో శుభాలు కల్గాలి

## -ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

**నందిగామ మార్చి21,ప్రభాతవార్త :** తెలుగు సంవత్సరాధి ఉగాధి,శోభాకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరికి శుభాలు కల్గాలని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,నందిగామ ఎంపిపి ఎం.ప్రియాంక శివశంకర్ గౌడ్,నందిగామ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డిలు ఆకాంక్షించారు.శోభాకృత్ నామ సంవత్సర సందర్భంగా ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఉగాది పర్వదినం ప్రజలందరికి ఆయురారోగ్యాలు ,అష్టఐశ్వర్యాలు,సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.












## గట్లపై ఉన్న కలుపుమొక్కలను తీసివేయాలి


పంటలను పరిశీలిస్తున్న ఎఓ పద్మావతి.

**బొంరాస్‌పేట్, మార్చి21, ప్రభాతవార్త ః**

వరి సాగుచేసిన రైతులు గట్లపై ఉన్న కలుపు మొక్కలను తీసివేయాలని బొంరాస్‌పేట్ మండలం దుప్‌చర్ల గ్రామంలో క్షత్రస్థాయిలో పర్యటించిన మండల వ్యవసాయ అధికారి పద్మావతి రైతులకు తెలిపారు. గట్లపై ఉన్న కలుపు మొక్కల వలన వరిపంటకు కాండం తొలుచు పరుగు, అగ్గి తెగులు నివసిం చిపంటను ఆశిస్తుందని అన్నారు. కాండం తొలుచు పురుగు నివారణ కోసం 3జి గుళికలు ఎకరాకు 10కిలోల చొప్పున వేయాలని అన్నారు. అగ్గితెగులు గమనించినచో నివారణ కోసం 0.6గ్రా., ట్రైసైక్లోజోల్ లీటరు నీటిలో కలిపి పంటకు పిచికారి చేసుకోవాలని రైతులకు ఆమే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ స్వాతి, రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**పరిగి మార్చి21, ప్రభాతవార్త :**

పేదింటి ఆడపిల్లల పెళ్లికి కళ్యాణ లక్ష్మి పథకం వరంగా మారిందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పరిగి మున్సిపల్ పరిధిలో షాదిముబారాక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నిరుపేద ఇంటిలో తల్లిదండ్రులకు భారం కాకుండదని ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ కళ్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరూ కళ్యాణ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 52మంది లబ్ధిదారులకు 52 లక్షల 30వేల 32 రూపాయలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి హరిప్రియ, ఎంపిపి అరవింద్ రావు, మార్కెట్ కమిటీ సురేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్టపరిహారం అందించాలి

### -మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి :


పంటలను పరిశీలిస్తున కొండ విశ్వేశ్యర్‌రెడ్డి, చంద్రశేఖర్‌లు

**మర్పల్లి మార్చి 21 ప్రభాతవార్త :**

వడగళ్ల వానతో పంటలు నష్ట పోయిన ప్రతి రైతుకు ఎకరాకు 40 వేలు పంట నష్ట పరిహారం చెల్లించాలని మాజి ఎంపి కొండవశ్వేశ్వర్‌రెడ్డి మాజి మంత్రి చంద్రశేఖర్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు మండలంలోని దమస్తాపూర్ కోత్లాపూర్ మొగిలిగుండ్ల పలు గ్రామాల్లో పర్యటించిపంట నష్టాన్ని పరిశీలించారు పెట్టు బడి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు వడగంళ్ల వానలతో తమ పంటులు తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఎరైతుకు నష్టం జరుగకుండా పంట నష్టాన్ని పరిశీలించాలనిఎకరాకు40 వేల రూపాయల పరిహారంతో పాటు రైతు రుణాలనుమాఫి చేయాలని నారు ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అద్యక్షులు సదానందరెడ్డి పాండుగౌడ్ మర్పల్లి మండల అద్యక్షులు మల్లేశ్‌యాదవ్ రామేశ్వర్‌రెడ్డి కృష్ణారెడ్డి మురళి కృష్ణశ్రీనివాస్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు పరిశీలన

**బొంరాస్‌పేట్, మార్చి21, ప్రభాతవార్త ః**

దుద్యాల్ మండల కేంద్రంలో చేపట్టిన నూతన సీసీ రోడ్డు పనులను బిఆర్ఎస్ పార్టీనాయకులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహకారం అయన అధ్వర్యంలో మండలంలో గతంలో ఎన్నడు జరగని సీసీ రోడ్లు, అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. గతంలో పాలించిన నాయకులు ఏ రోజు కూడా మారుమూల గ్రామాలు, తాండలను పట్టించుకోలేదన్నారు. నేడు గ్రామాలు, తాండల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ఎమ్‌జిఎన్ఆర్ఈజిఎస్ నిధులు 15లక్షలతో ఏర్పాటు చేసిన సీసీరోడ్డు పనులను మంగళవారం నాడు నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, తాలుక యువనాయకులు నరేష్‌గౌడ్, బసిరెడ్డి, యూనిస్, రాజు, కేశవులు, రమేష్, మోహన్, అష్రాప్, ఖాలీల్, కాసిం, బల్‌సింగ్, కవిత తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న నాయకులు.

## కంటి సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం : వైస్ ఎంపీపీ


కంటి వెలుగును ప్రారంభిస్తున్న వైస్ ఎంపిపి తదితరులు

**కొందుర్గు, మార్చి 21, (ప్రభాతవార్త) :**

ప్రజలందరూ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్ గ్రామంలో సర్పంచి శ్రీధర్‌రెడ్డితో కలిసి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు డాక్టర్ మహేష్, ఎంపీడీఓ డాక్టర్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి రమేష్‌నాయక్, నాయకులు దర్గా రాంచంద్రయ్య, ఎదిరా రామకృష్ణ, రామకృష్ణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, పుట్టపాటి శ్రీనివాస్, యాదయ్య, ప్రకాష్, శ్రీశైలంతో పాటు ఆశ వర్కర్లు వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**మర్పల్లి మార్చి 21 ప్రభాతవార్త :**

మర్పల్లి మండలంలోని కోటమర్పల్లి గ్రామానికి చెందిన గొల్ల రుక్కమ్మ సోమవారం రాత్రి మృతి చెందగా అట్టి విషయం తెలుసుకున్న ఎస్‌కేఆర్ ట్రస్ట్ చైర్మెన్ జిల్లా గ్రంథలయ మాజి చైర్మెన్ కొండల్‌రెడ్డి రుక్కమ్మ అంత్యక్రియలకు 5వేల రూపాయలు గ్రామ ఉపసర్పంచ్ అంజిరెడ్డి చెంద్రశేఖర్‌రెడ్డి వెంకట్‌ల ద్వార 5వేలు పంపగా వారు మృతురాలి ఇంటికి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల నగదును అందజేశారు . ఈకార్యక్రమంలో కిష్టయ్య రాములు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.















## శామీర్‌పేట శివాలయంలో ప్రత్యేక పూజలు



శామీర్‌పేట శివాలయంలో జరిగిన ప్రత్యేక పూజలు,పాల్గొన్న భక్తజనం దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 21, ప్రభాతవార్త**

శామీర్‌పేట శివాలయం (శ్రీభవాని రామలింగేశ్వరస్వామి) లో మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు జరిగాయి. సోమవారం రాత్రి శామీర్‌పేటలోని శివాలయంలో మాసశివరాత్రిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు జి.మురళీధర్‌శర్మ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రాభిషేకం, మంత్ర పుష్పం, అర్చన, తదితర పూజా కార్యక్రమాలను ఘనంగ నిర్వహించటం జరిగింది. ఆ తరువాత ప్రసాద వితరణ కార్యక్రమం, అనంతరం ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన భజన బృందంచే భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్సు, స్టేషనరీ మెటీరియల్ పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 21, ప్రభాతవార్త:**

మండలంలోని కొర్రెముల, అన్నోజిగూడ ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం శ్రీ రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏగ్జామ్స్ ప్యాడ్సు, పెన్సిల్, పెన్నులు, కాంపాక్సు బాక్సులు అందజేసినట్లు ఆ సంస్థ అధ్యక్షుడు ఉదయ్ రెడ్డి తెలిపారు. ఆయా గ్రామాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు దాదాపు వందమందికి పైగా ఏగ్జామ్స్ స్టేషనరీ మేటీరియల్స్ విరాళంగా పంపిణీ చేసినట్లు సంస్థ ఫౌండేషన్ అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు మనోజ్ రెడ్డి, సభ్యులు సంతోశ్, శ్రీనివాస్ రెడ్డి, పండు తదితరులు పాల్గొన్నారు.



.శ్రీ రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొర్రెముల జడ్పీ పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు ఏగ్జామ్సు ప్యాడ్సు స్టేషనరీ మేటీరియల్ పంపిణీ చేస్తున్న సంస్థ అధ్యక్షుడు ఉదయ్ రెడ్డి.

## నీటి ప్రాధాన్యత-పరిరక్షణపై అవగాహన సదస్సు

**శామీర్‌పేట, మార్చి 21, ప్రభాతవార్త**

నీటి ప్రాధాన్యత-పరిరక్షణపై రైతులకు, అధికారులకు అవగాహన సదస్సును జిల్లా భూగర్భ జల అధికారి కె.రేవతి పాల్గొని అవగాహన కల్పించారు. నీటి ఆదా, ప్రాధాన్యత, పరిరక్షణకు కృషి చేస్తామని ప్రమాణం చేయించారు. మంగళవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామ పరిధిలో ఉన్న మండల రైతువేధికలో రైతులకు, అధికారులకు అవగాహన సదస్సును నిర్వహించి నీటి ప్రాధాన్యత గురించి ఆమె వివరించారు. భూగర్భ జలాల వినియోగం, పరిరక్షణలో భాగంగ ప్రతి ఇంటి వద్ద ఇంకుడు, గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. పొలంలలోనూ ఫారం ఫాండ్ (నీటి కుంటలు) ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. ఇళ్లలో, వ్యవసాయంలోనూ నీటి వాడకంపై అవగాహన కల్పించారు. జిల్లాలో నీటి వనరులు, లభ్యత, వాడకం, నిల్వలు పలు అంశాలపై వివరించారు. వర్షపాతం ఫిబ్రవరి 2023వరకు 8.97మీటర్ల నీరు నమోదు కాగా, గత సంవత్సరం అదే మాసంలో 9.54మీటర్ల నమోదు అయినట్లు, వర్షాలు బాగా కురిసి నీటి మట్టం బాగా పెరిగినట్లు ఆమె వివరించారు. ఈ సదస్సులో జిల్లా అధికారి రేవతితో పాటు అసిస్టెంట్ హైడ్రోజియల్‌జిస్ట్ డాక్టర్ సత్యనారాయణ, కార్తికప్రియ, శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేశ్, వ్యవసాయ విస్తరణ అధికారి రవియాదవ్, పలువురు రైతులు పాల్గొన్నారు.



మండల రైతు వేధిక భవనంలో నీటి ప్రాధాన్యత-పరిరక్షణపై ప్రమాణం చేసిన రైతులు, అధికారులు,పాల్గొన్న జిల్లా సంబంధిత అధికారి కె.రేవతి,పాల్గొన్న తదితరులు







# ఉద్యానవన పంటలతో అధిక లాభాలు



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చక్రపాణి, ఎమ్మెల్యే ఆనంద్

### -జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి చక్రపాణి

**వికారాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ఉద్యానవన పంటలతో రైతులు అధిక లాభాలు సాధించవచ్చని జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి డి.చక్ర పాణి అన్నారు. శ్రీ కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం లోని కూరగాయ పరిశోధన కేంద్రం, రాష్ట్ర ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో వికారా బాద్ మండలం నారాయణ్‌పూర్ గ్రామంలోని రైతు వేదికలో ఔత్సాహిక చామ దుంప, మోరంగడ్డ రైతులకు మంగళవారం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ, తెలంగాణ లో చేమగ డ్డ, మొరంగడ్డ పురోగమనంలో ఉందని తెలిపారు. తెలంగాణ లో కేవలం రంగా రెడ్డి జిల్లా లో మాత్రమే చేమగడ్డ సాగు చేయబడుతుందని అన్నారు. వికారాబాద్ మండలంలోని అత్వెల్లి, కొంపల్లి, మదనపల్లి, ఎర్రవల్లి, ఫులమద్ది గ్రామాల్లోని భూములు వాతావరణం ఉద్యాన పంటలకు అనుకూలంగా ఉంటుందని తెలిపా రు. హైదరాబాద్‌కి సమీపాన ఉండడం వలన కూరగాయల సాగు సులభంగా చేపట్ట వచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతు కు ఆనంద్, వ్యవసాయ శాస్త్రవేత్తలు అనిత, ప్రీతంగౌడ్, వీర సురేష్ పాల్గొన్నారు. అనంతరం రైతులకు ఉద్యానవన పంటల విత్తనాలను పంపిణీ చేశారు.






## ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలి

### -జిల్లా విద్యాధికారి రేణుకాదేవి

**వికారాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలను ఏర్పాటు చేసి, విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి సూచిం చారు. మంగళవారం స్థానిక డైట్ కళాశాలలో గ్రంథాలయాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పూర్తి స్థాయి లో గ్రంథాలయాలను ప్రభుత్వ నిధుల సహకారంతో ఏర్పాటుచేయబడుతున్నాయని తెలిపారు. వీటిని పూర్తి స్థాయి లో సద్వినియోగపర్చుకొని పిల్లల్లో పఠన సామర్థ్యం పెంపొ దింప చేయాలనీ సూచించారు. నేటి మొబైల్ యుగంలో పఠనాసాక్తి తగ్గిందని, దాన్ని పెంపోదించాల్సి న బాధ్యత ఉపా ధ్యాయులదేనని అన్నారు. సెక్టోరియాల్ అధికారి మాట్లాడు తూ, జిల్లాలో మొత్తం 154 పాఠశాలలో గ్రంథాల యాల అబి వృద్ధికి ఎన్నిక కాబడినవి అని, వాటికి పూర్తి స్థాయిలో సద్వి నియోగ పర్చుకొని పిల్లలలో భాష సామర్థ్యాలు పెంపోదుటకు కృషి చేయాలని తెలిపారు. తొలిమెట్టు కార్యక్రమానికి అ ౦సం ధానము చేసి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు, భాష సామ ర్థ్యాలు పెంచాలని సూచించినారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈఓ రేణుకాదేవి






## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:**

తెలుగు ౨ాతన సంవత్సరం శోభకృత్ నామ ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉగా ది పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, తెలుగు ౨ాతన సంవత్సరాదిలో కొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, అందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు తమకంటూ ౨ాతన లక్ష్యాల ౦ నిర్దేశించుకొని, ఆ లక్ష్యాల ౦ అదిగమిం చేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిస్తే చర్యలు తప్పవు

**షాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపిస్తే కఠిన చర్య లు తప్పవని ట్రాఫిక్ ఎస్సై విఠ ల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కుర్వగూడ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ.... వాహనదా రులు రోడ్డు నిబంధనలు పాటి స్తూ ప్రమాదాలు జరగకుండా ఉం డాలన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలన్నారు. కారులో ఉన్న వారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని, ఓవర్ స్పీడ్ పోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ట్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం లాంటివి చట్ట విరుద్ధమన్నారు. అందరూ జాగ్రత్తగా వాహనాలు నడిపి ఇంటికి క్షేమంగా చేరుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు.



చోదకులను డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న ఎస్సై






## విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



విద్యార్థులకు ప్యాడ్‌లను పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్

**శంకర్‌పల్లి, మార్చి 21, ప్రభాతవార్త :** విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శంకర్ పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయ లక్ష్మిప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలో ని అయ్యప్పరెడ్డిగూడెంలోని ప్రభు త్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను స్టేషనరీలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరు తమకు తోచిన సహాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.










## ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 21, ప్రభాతవార్త**

ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం ఆయన పేర్కొంటూ శోభ కృత్ నామ సంవత్సరంలో ప్రజలందరికి శుభాలు జరగాలని ఉగాది పండుగను ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో బంగారు తెలంగాణగ రూపుదిద్దుకుంటుందన్నారు. అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందించటంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగ నిలుస్తుందన్నారు. ఈ తెలుగు నూతన సంవత్సరంలో మరింత ప్రగతిని సాధించాలని అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఆనందోత్సవాలతో గడపాలని కోరుకుంటున్నట్లు మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసిస్తే మంచి ఫలితాలు

### -ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

**పూడూరు, మార్చి 21, ప్రభాతవార్త :**

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసిస్తే మంచి ఫలితాలువచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు.పూడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్ ఆర్థిక సాహాయంతో మంగళవారం విద్యార్థులకు పరీక్షఫ్యాడ్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల పిల్లలే ప్రభు త్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించేందుకు ముందుకు వస్తారన్న ఉద్దేశం తో సిఎం కెసిఆర్ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు.గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి నవారే ఉన్నత శిఖరాలకు ఎదిగారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లేశం,జడ్పిటిసి మేఘమాల,సర్పంచ్ నవ్యానర్సింహ్మా రెడ్డి,ఉప సర్పంచ్ రాజేందర్,పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్,మండల సర్పంచుల సంఘం అద్యక్షుడు అనంతరెడ్డి,ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం,బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు మహిపాల్‌రెడ్డి,నాయకులు హరీశ్వర్‌రెడ్డి, రయీస్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



పూడూరు జిల్లా పరిషత్తు పాఠశాలలో విద్యార్థులకు ఫ్యాడ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,ఎంపిపి మల్లేశం,పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్ తదితరులు















# రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల రూపురేఖలు మార్చింది : ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

**పూడూరు, మార్చి 21, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల రూపురేఖలు మార్చిందని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపిపి పూడుగుర్తి మల్లేశం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికోసం ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో త్రాగునీటి సమస్యను శాశ్వతంగా తీర్చింది కెసిఆర్ ప్రభుత్వమే అని,ఇక్కడి మోడల్‌ను చూసి కేంద్రంకూడా జల్‌జీవన్‌ను ప్రవేశపెట్టిందని,అయినా పూర్తిస్థాయిలో అమలకు నోచుకోలేదన్నారు.మండలంలో తారురోడ్ల,పున:నిర్మాణానికి,నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరీ చేసి టెండర్లుకూడా పూర్తి చేశామని,త్వరలో వాటి నిర్మాణపు పనులు పూర్తి అవుతుందని వివరించారు.గతంలో గ్రామ పంచాయతీల్లో వివిధ పథకాలకింద చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు మార్చినెల చివరలో చెల్లించేందుకు ఐటిశాఖ మంత్రి కెటిఆర్ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారని వివరించారు.అంతకుముందు దేవనోనిగూడలో ఊరు చివరలో కొత్తగా నిర్మించిన ఇండ్లకు కరెంటు స్తంభాలను ఏర్పాటు చేయాలని సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్ సభదృష్టికి తేగా,గత నాల్గు సంవత్సరాలుగా గ్రామంలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని పలుమార్లు జరిగిన సర్వసభ్య సమావేశంలో సభదృష్టికి తెచ్చినా ఫలితంలేదని నిజాంపేట్ మేడిపల్లి సర్పంచ్ పెంటమ్మ ఆదేధన చెందారు.కద్మూరులో మిషన్ భగీరథ నీటి సమస్యను తీర్చేందుకు అధికారులు తగిన చొరవ చూపాలని ఎంపిపి మల్లేశం సూచించారు.పాఠశాలలకు మంజూరీ అయిన ప్రహరీగోడలు,తదితర నిర్మాణల్లో ప్రజా ప్రతినిధులు జాప్యం చేస్తున్నారని,వారితో కాకుంటే ఇతరులకు అప్పజెప్పినా పూర్తి చేస్తారని,ఎంఈఓ హరిశ్చంద్ర సభదృష్టికి తెచ్చారు.కద్మూరు పాఠశాల ఆవరణలో మొర్రం ఉన్నందున మరుగుదొడ్ల నిర్మాణానికి,మొక్కలు నాటేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు స్థానికులు తెలిపారని ఎంపిడిఓ ఉమాదేవి వివరించారు. పాఠశాలలో పనిచేసేందుకు పంచాయతీ తరపున అటెండర్‌ను నియమించుకునే అవకాశం ఉందా? అని పెద్ద ఉమ్మెంతాల్ సర్పంచ్ శ్రీధర్‌గుప్తా సభ ధీష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మేఘమాల,వైస్ ఎంపిపి మహిపాల్‌రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, సర్పంచుల సంఘం అద్యక్షుడు అనంతరెడ్డి ఎంపిటిసిలు సురేందర్,రామక్రిష్ణారెడ్డి,యాదమ్మ,నాగమణి,సల్మాబేగం,సర్పంచులు నవ్యా నర్సింహ్మారెడ్డి,పాపయ్య,శివయ్య,అంజనేయులు,పలుశాఖల అధికారులు,పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.


పూడూరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

# సింహవాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు...

## -కొనసాగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు



సింహవాహనంపై ఊరేగుతున్న శ్రీనివాసుడు.... పూలంగి సేవ పూజలందుకుంటున్న శ్రీనివాసుడు

**కొడంగల్,మార్చి 21ప్రభాతవార్త**

స్ధానిక శ్రీమహలక్ష్మి వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా రోజుకో వాహనంపై శ్రీనివాసుడు ఊరేగుతు భక్తులకు ధర్శనభాగ్యం కల్పిస్తున్నారు.మంగళవారం సింహవాహనంపై ఆలయం నుంచి జాతర స్దలం వరకు ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.మధ్యాహ్నం వేళల్లో శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు.స్నపన తిరుమంజనంలో విశేషంగా పాలు,పెరుగు,కొబ్బరి పాలు,నెయ్యి,పసుపు,చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం నిర్వహించారు.కాగా అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారికి విశేషంగా పూలతో అలంకిరించి పూలంగిసేవ,ఊయ్యాల సేవ తదితర కార్యక్రమాలకు కొడంగల్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ప్రతిరోజు ఉదయం నుంచి స్వామివారి సుప్రభాతంతో ప్రత్యేక పూజలతో సాయంత్రం వేళ తిరుపతి మాదిరిగానే వివిధ వాహనాలపై స్వామివారి ఊరేగింపు కొనసాగుతుంది.బ్రహ్మోత్సవాలను తిరుమల తిరుపతి ఆలయ అర్చక బృంధం అద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం విశేషంగా భావించవచ్చు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్దానిక బాలాజీనగర్ ప్రాంతం ఉదయం నుంచి రాత్రి వరకు గోవిందా నామస్మరణలతో మారుమ్రోగుతు స్వామివారి కృపకు పాత్రులవుతున్నారు.ఉత్సవాల్లో ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్,నందారం రత్నం,రాజేందర్,బాల్‌రాజ్,గోపాల్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## అన్నారంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమం

**కొడంగల్,మార్చి 21ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుంది.కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి మంగళవారం గ్రామ సర్పంచ్ టీ.అనిత పకీరప్ప,పంచాయతీ కార్యదర్శి వరుణ్,వైద్య బృంధం డాక్టర్ మహేందర్ తదితరులు కంటి అద్దాలను అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కంటి పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా కళ్ళ అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


అన్నారంలో కంటివెలుగులో కళ్ళ అద్దాలను అందజేస్తున్న సర్పంచ్ తదితరులు









## మణికొండలోని రాజశేఖర్‌రెడ్డి ఇంట్లో సోదాలు చేసిన సిట్ బృందం

**నార్సింగి, మార్చి 21 ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్‌సి పరీక్షా పత్రాల లీకేజీల కేసులో సిట్ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. తమకు అనుమానం వచ్చిన ఏ ఒక్క క్లూను కూడా వదుల కుండా తనిఖీలు చేస్తున్నారు. ఇప్పటి వరకు సిట్ అధికారుల అదుపులో ఉన్న ప్రవీణ్, రాజశేఖర్‌రెడ్డిలు ఇస్తున్న సమాచారంను ఒకటికి రెండు మార్లు క్రాస్ చెక్ చేసుకుంటూ దర్యాప్తును పరుగులు పెట్టిస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు సైతం పరీక్షా పత్రాల లీకేజీలపై ప్రభుత్వంలోని పెద్దలపై, సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులున్నారని ఆరోపిస్తుండడంతో మరింత అప్రమత్తంగా సిట్ బృందం విచారణ చేపడుతుంది. తాజాగా మంగళవారం మణికొండలో ఉన్న రాజశేఖర్‌రెడ్డి ఇంట్లో సిట్ బృందం సోదాలు చేసింది. ఇక్కడ మరికొన్ని ప్రశ్నా పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లీకేజీలకు సంబంధించి మరిన్ని కీలకమైన ఆధారాలను సేకరించినట్లు తెలిసింది. మార్చి 5.వ,తేదీన గోపాల్, నీలేష్‌లు సైతం పరీక్షలు లీకైన ప్రశ్నాపత్రాలను అనుసరించే జవాలు రాసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. నీలేష్, గోపాల్‌లకు నీలేష్ సోదరుడైన రాజేంద్ర నాయక్ డబ్బులు సమకూర్చినల్లు తెలిసింది. మేడ్చెల్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కేతావత్ శ్రీనివాస్ నుంచి డబ్బులు తీసుకున్నట్లు విచారణలో తేల్చారు. ముందస్తుగానే ప్రశ్నాపత్రం ఇచ్చినందుకు ఇద్దరు కలిసి కానిస్టేబుల్ శ్రీనివాస్ ద్వారా రూ.14.లక్షలు సమకూర్చినట్లు సిట్ అధికారులు గుర్తించినట్లు సమాచారం. సిట్ అధికారులు సంచలనం సృష్టించిన ఈ కేసుకు సంబంధించిన ప్రతీ చిన్న అంశంను క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని ఆధారాలు సేకరిస్తున్నారు. పూర్తి ఆధారాలు సంపాదించి దోషులకు చట్టం పరిధిలో కఠినమైన శిక్షలు పడేలా సిట్ బృందం పని చేస్తుంది.

## స్వప్నలోక్ బాధిత కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

### ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కోర్ కమిటి సభ్యుడు డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్

సైఫాబాద్, మార్చి 21 ప్రభాతవార్త: సికింద్రాబాద్ స్వప్నలోక్ కిరణ్ కాంప్లెక్స్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటి సభ్యుడు డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. కాంప్లెక్స్‌లో అవసరమైన భద్రత, అగ్నిమాపక భద్రతా చర్యలను తనిఖీ చేయడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారని ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు కొవ్వొత్తులు వెలిగించి మృతిచెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలిన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో మృతి చెందినవారంతా యువతీయువకులేనని, వారి ఉజ్వల భవిష్యత్తు అగ్నికి అహుతి అయ్యిందని, అంతా బలహీన వర్గాలవారేనని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బిడ్డలు అప్పులు చేసి లక్షలాది రూపాయలు క్యూ నెట్ సంస్థకు చెల్లించి ఉద్యోగంలో చేరారని ఆ సంస్థ నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి కోట్లాది రూపాయలు దండుకున్న ఆ సంస్థపై పలు పోలీస్ స్టేషన్‌లలో కేసులు కూడా నమోదు అయ్యాయని గుర్తు చేశారు. ఆ సంస్థపై రాష్ట్ర ప్రభుత్వం ఉదాసిన వైఖరి అవలంభిస్తూ ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని సుధాకర్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోర్ కమిటి సభ్యుడు బుర్ర రాముగౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు ఆఫస, హరిచరణ్, రాకేష్‌సింగ్, రేష్మా, ఫాతిమా, ఎండి ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ఒయూకు వస్తే అడ్డుకుంటాం : గెల్లు శ్రీనివాస్ యాదవ్

తార్నాక, మార్చి 21 ప్రభాతవార్త: టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి ఒ.యూకు వస్తే అడ్డుకుంటామని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం బీఆర్ఎస్వీ నాయకులతో కలిసి ఆయన ఒ.యూలో మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్‌కు ఆద్యుడు రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. పేపర్ లీకేజీపై ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపనలు చేస్తున్న రేవంత్ రెడ్డికి తగిని గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అందుకే పేపర్ లీకేజీపై సిట్ విచారణ జరుగకుండా నిందితుడైనా రాజశేకర్‌రెడ్డి బార్యతో రేవంత్ రెడ్డి కేసు వేయించారని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పేపర్లు లీకేజీ అయితే అక్కడ ఎవరైనా రాజీనామాలు చేశారా అని ప్రశ్నించారు. రాజస్థాన్ సీఎం టీచర్ కుంభకోణం జరిగితే ఆయన రాజీనామా చేశారా అన్నారు. కేంద్రప్రభుత్వం ఉద్యోగాల నోటీఫికేషన్ ఇవ్వలేదని దీనిని కాంగ్రెస్ ఎందుకు ప్రశ్నించడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుంగబాలు, మందాల భాస్కర్, వీరబాబు, తొట్ల స్వామి, కడారి స్వామి, కిరణ్ గౌడ్, రఘురాం, హరిబాబు, శిగ వెంకట్, దశరథ్, నవీన్ గౌడ్, కృష్ణ, రమేష్ గౌడ్, నాగేందర్‌రావు, ఆవినాష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలి : నివేదిత

కంటోన్మెంట్,మార్చి 21 ప్రభాతవార్త: ముఖ్య మంత్రి కేసిఆర్ తెలంగాణలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని, అందు వల్ల బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే దివంగత జి.సాయన్న కూతురు నివేదిత తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి వందలాది మంది కార్యకర్తలు, నాయకులు ఊరేగింపుగా తెలంగాణ భవన్‌కు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా నివేదిత మాట్లాడుతూ తన తండ్రి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో కంటోన్మెంట్‌లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ లాస్య నందిత, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పనస సంతోష్,సదానంద్ గౌడ్,సి.సంతోష్ యాదవ్, బత్తుల నారాయణ, కిరణ్, కాశిరెడ్డి, రాము, నాగినేని ససరిత,రేపాల వెంకటేశ్వర్లు,తేజ్‌పాల్,ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం

చార్మినార్,మార్చి 21 ప్రభాతవార్త : పేద ప్రజల అభ్యున్నతి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ అన్నారు. చార్మినార్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు బుధవారం ప్రగతి భవన్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనటానికి వెళ్లారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె.శ్రీ కాంత్,మొగల్‌పుర డివిజన్ అధ్యక్షులు రాధాకృష్ణ,పురానాపూల్ డివిజన్ అధ్యక్షులు టి.రవీశ్వరరావు,శాలిబండ డివిజన్ అధ్యక్షులు మహ్మద్ హమేర్,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పి.లక్ష్మణ్,నిమ్మగడ్డ రమేష్,గోపీగౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పద్మశాలిపురంలో పర్యటించిన కార్పొరేటర్

మైలార్‌దేవ్‌పల్లి,మార్చి 21 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురంలో కొత్తగా సిసి రోడ్లు,భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సమస్య,రహదారుల మరమ్మతులు తదితర మౌళిక వసతుల కల్పన కోసం బుధవారం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి జిహెచ్ఎంసితో పాటు పలు విభాగాలకు చెందిన అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.బస్తీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలిపురం ప్రజల సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తానని తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బుచ్చిరెడ్డి,జనార్దన్,రాజ్‌కుమార్,అవినాష్, పాల్గొన్నారు.










## దూద్‌బౌలిలో అన్నదానం

**చార్మినార్, మార్చి 21 ప్రభాతవార్త :**
పాతబస్తీ దూద్‌బౌలిలోని వాసవి భవనం,శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయం లో బుధవారం అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో దూద్‌బౌలి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోరేటి ఆనంద్ గుప్తా,శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయం కమిటి చైర్మన్ కె.వెంకటాచలం ముదిరాజ్,ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు నర్సింగరావు,శ్రవణ్ కుమార్, లక్ష్మణ్,శ్రీనివాస్ చారి,సుధాకర్,సీతారాం,బాలేష్,మహిళా మండలి సభ్యులు క్రిష్ణవేణి,పద్మజ,స్వప్న పాల్గొన్నారు.










# నిమ్స్‌లో నర్సుల ఆందోళన

**-కొన్నిగంటలపాటు ఆగిన ఎమర్జెన్సీ సేవలు**

**-ఉన్నతాధారులతో చర్చల అనంతరం ఆందోళన విరమణ**

**హైదరాబాద్, మార్చి21,ప్రభాతవార్త:**
హైదరాబాద్ పంజాగుట్టలోని నిమ్స్‌లో నర్సులు ఆందోళనకు దిగారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హాస్పిటల్ ముందు నర్సులు పెద్దఎత్తున బైఠాయించారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎమర్జెన్సీ సర్జరీలకు సైతం ఆటంకం ఏర్పడింది. దీంతో రోగులకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సోమవారం రాత్రి నుంచి నర్సులు ఆందోళనకు దిగగా సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళన ఆపేది లేదని నర్సులు చెప్పారు. ఇంఛార్జ్ డైరెక్టర్ అదనపు డ్యూటీలు వేస్తూ ఒత్తిడికి గురి చేస్తున్నారని నర్సులు ఆరోపించారు. అయితే ఈమెమోలను వెనక్కి తీసుకోవాలని అలాగే ప్రస్తుత డైరెక్టర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈనేపథ్యంలో త్రిసభ్య కమిటీ నిమ్స్ డైరెక్టర్ బీరప్పతో సమావేశం అయ్యారు. తక్షణమే మెమోలను వెనక్కి తీసుకుంటేనే విధులకు హాజరవుతామని స్పష్టం చేశారు. దీంతో వారు సాను కూలంగా స్పందించడంతో ఆందోళన విరమించారు.

### అంబేద్కర్ జయంతి ఉత్సవాల చైర్మన్‌గా ఉపకులాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**-మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఎస్సీ57ఉపకులాల ఐక్యవేదిక వినతి**

**హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త:**
డాక్టర్ బిఆర్అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రావు జయంతి ఉత్సవాలను గత 20 ఏళ్లుగా జరుగుతున్నప్పటికీ ఉత్సావాల కమిటీ చైర్మన్‌లుగా కేవలం రెండుకు లాలవారికే ఇచ్చి మిగతా ఉపకులాలను విస్మరిస్తున్నారని ఎస్సీ 57 ఉపకులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజలింగం అన్నారు. ఈమేరకు మంగళ వారం తమ ప్రతినిధి బృందంతో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాలకు చెందిన వారికి ప్రతి దాంట్లో అన్యాయం జరుగుతుందన్నారు. అటు దళితబంధులోనూ ఉపకులాలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఉపకులాలను సైతం ఎస్సీలేనన్న విషయాన్ని గుర్తించి కమిటీ ల్లోకి తీసుకోవాలన్నారు. ఈసారి జరిగే ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా ఎస్సీ పకులా లకు చెందిన వారికి అవకాశం ఇవ్వాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు.మంత్రిని కలిసి న వారిలో ఎస్సీ 57 ఉపకులాల ఐక్యవేదిక అధ్యక్షులు చింతల రాజలింగం, వర్కింగ్ ప్రెసిడెంట్ టంటం జాంగిర్, ప్రధాన కార్యదర్శి బాణాల మంగేష్, ఉపా ధ్యక్షులు ఏర్పాల యాదయ్య తదితరులు ఉన్నారు.

## చిన్నారులు రేబిస్ వ్యాధితో చనిపోవడం బాధాకరం

### ప్రముఖ సినీనటుడు శరత్‌కుమార్

హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త: ఎక్కువమంది చిన్నారులు రేబిస్ వ్యాధి కారణంగా చనిపోవడం బాధాకరమని ప్రముఖ సినీనటుడు శరత్‌కుమార్ అన్నా రు. దేశంలో 17శాతం మంది ఈవ్యాధి వల్లనే మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెంపుడు కుక్కలకు, వీధి కుక్కలకు తప్పనిసరిగా వాక్సిన్ వేయిం చాలని సూచించారు. ఈమేరకు మంగళవార బేగంపేట్ ప్లాజా హోటల్‌లో హెర్మియోన్ డంకన్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు,ప్రముఖ వైద్యులు శ్రీనివా స్‌రెడ్డి ప్రారంభించినున్న సెవెన్ ఓక్స్‌పెట్ వైద్యశాల పోస్టర్‌ను ఆయన ఆవిష్క రించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కుక్కల సంరక్షణకు ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా వాటి పోషణ, సంరక్షణ సంబంధించి ఉచిత సేవలు అందించడం హర్షణీయమన్నారు. డా.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 24న నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో శునకాలకు ఉచిత వ్యాక్సిన్ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని అందరూ వినియోగించు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి పనులలో నాణ్యతను పాటించాలి : మేయర్

**నార్సింగి, మార్చి 21 ప్రభాతవార్త :**
బండ్లగూడ జాగిర్ కార్పోరేషన్ పరిధిలో జరిగే అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. మం గళవారం పలు వార్డులలో జరుగుతున్న మంచినీటి పైప్‌లైన్ పనులను మేయర్ పరిశీలించారు. అక్కడే ఉన్న కాంట్రాక్టర్లతో మాట్లాడి నాణ్యతా విషయంలో రాజీ పడవద్దని, మనం చేసిన అభివృద్ధి ఫలాలు పది కాలాల పాటు ప్రజలకు అందా లన్న బాధ్యతతో పనులు చేయాలని సూచించారు. ప్రజా సేవ చేసే అవకాశం లభించడం మన అదృష్టమని, పదవిలో ఉన్నన్ని రోజులు ప్రజలకు మేలు జరిగే పనులే చేసేందుకు అంకిత భావంతో పని చేస్తానని మహేందర్‌గౌడ్ స్పష్టం చేశా రు. అధికారులు, తోటి కార్పోరేటర్లందరి పూర్తి సహకారంతోనే బండ్లగూడ జాగిర్ కార్పోరేషన్‌లో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని వివరిం చారు. ముఖ్యంగా మౌళిక వసతులైన మంచినీరు, డ్రైనేజి, వీధి దీపాలు, అంతర్గ త రోడ్లు, పార్కులు, స్మశాన వాటికలు వంటి వాటికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. హరితహారం, పరిశుభ్రతలో కార్పోరేషన్ ప్రజలను సైతం భాగస్వాములను చేస్తున్నట్లు మేయర్ మహేందర్‌గౌడ్ స్పష్టం చేశారు.

## పేదల అభ్యున్నతే టీడీపీ ధ్యేయం


ఆమనగల్లులో ఇంటింటికి ఇంటింటికి తెలుగుదేశం నిర్వహిస్తున్న తెలుగుతమ్ముళ్ళు

**ఆమనగల్లు, మార్చి21, ప్రభాతవార్త:**
పేద, మధ్య తరగతి వర్గ ప్రజల సంక్షేమం కోసమే తెలుగుదేశంపార్టీ ఆవిర్భవిం చిందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎంగలి శ్రీధర్ అన్నారు. టీడీపీ ప్రభుత్వ హాయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గణనీయంగా అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం విశ్వవ్యాప్తి ఖ్యాతిని సొంతం చేసుకుందని ఆయన కొనియాడారు. టిడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు చేపడుతున్న ఇంటింటికీ తెలుగుదేశంపార్టీ కార్యక్రమం మంగళ వారం ఆమనగల్లు పట్టణంలో స్థానిక టిడీపీ శ్రేణులు నిర్వహించారు. పట్టణం లోని శివాలయంనగర్, ఉదయ్‌నగర్ కాలనీలో తెలుగుతమ్ముళ్లు పర్యటించి టీడీపీ కరపత్రాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రతిని ధి ఎంగలి శ్రీధర్, టిడీపీ సీనియర్ నాయకులు కాలెమల్లయ్య, నియోజకవర్గ ప్రతినిధి గుండ్రాతి కుమార్‌గౌడ్‌లు పర్యటించిన ఈసందర్భంగా వారు మాట్లాడు తూ తెలుగు ప్రజల గుండెల్లో టీడీపీ పార్టీ చిరస్థాయిగా స్థానం సంపాదించిం దన్నారు. టీడీపీ ఆశయాలు, సిద్ధాంతాలు పేద, మధ్య తరగతి సంక్షేమాభివృద్ధికి తోడ్పడుతాయని వివరించారు. ప్రజావ్యతిరేక పాలనను అవలంబిస్తున్న ప్రభు త్వాలకు ప్రజలే గుణపాఠం చెబుతారని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు ఆదరించి తెలంగాణ రాష్ట్రంలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో చలిచీమల పెంటయ్య, తోట నరేష్‌యాదవ్, వెంకటేశ్‌గౌడ్, మణి, నరేష్ తదితరులు ఉన్నారు.









## పారిశుధ్య నిర్వహణపై శ్రద్ధ వహించాలి

**ఘట్‌కేసర్, మార్చి 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం పారిశుధ్య సిబ్బందికి సంవత్సరానికి సరిపడా సామాన్లు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిల చేతుల మీదుగా పారిశుధ్య కార్మికులకు సబ్బులు, నూనె, చెప్పులు, బట్టలు, టవల్స్‌ను పంపిణీ చేశారు. కరోనా సమయంలో కార్మికులు ప్రాణాలకు తెగించి పారిశుధ్య పనులు చేశారని సేవలను కొడియాడుతూ విధులు సక్రమంగా నిర్వహించాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, నస్రీన్‌సుల్తానా, మేనేజర్ అంజిరెడ్డి, బ్రాండ్‌అంబాసిడర్ సిరాజుద్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.


ఘట్‌కేసర్‌లో సిబ్బందికి పారిశుధ్య వస్తువులు అందజేస్తున్న చైర్‌పర్సన్ పావనియాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

## విజయవంతమైన వైద్య శిబిరం

**కడ్తాల్,మార్చి 21 ప్రభాతవార్త :** మండలంలోని రావిచెడ్ గ్రామంలో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. డా. ఉప్పల అఖిల్ సారధ్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ భారతమ్మ వితరయ్యగౌడ్, నాయకులతో కలిసి ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జడ్పీటిసి ఉపనపల వెంకటేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసా గుతాయని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ వితరయ్యగౌడ్, మాజీ సర్పంచ్‌లు మహెం దర్‌రెడ్డి, యాదయ్య, మాజీ ఎంపిటిసి రంగయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ డా. శ్రీనివాస్, రవికు మార్,శేఖర్, విజయ్, తిరుపతి, మహేష్, రమేష్‌గౌడ్, రాజు, కృష్ణ, రాంరెడ్డి, దేవేందర్, ఉప్పల వెంక టేష్ మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.


మందులను అందజేస్తున్న దృశ్యం




## డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలి

**ఘట్‌కేసర్, మార్చి 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ 18వ వార్డులో డ్రైనేజీ మరమ్మత్తు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా డ్రైనేజీ పనులు చేపట్టాలని ఆమె సూచించారు. వర్షం నీరు, డ్రైనేజీలో కలిసి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని నాణ్యతతో పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కుతాడి రవీందర్ పాల్గొన్నారు.


డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్






## డ్రోన్ పిచికారీ విధానంపై రైతులకు అవగాహన

**ఘట్‌కేసర్, మార్చి 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో మంగళవారం డ్రోన్ ద్వారా పంటలపై మందులు పిచికారీ చేసే విధానంపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఎదులాబాద్‌లోని రైతువేదికలో డ్రోన్ల పనితీరుపై వివరించడంతో పాటు ఉదయ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్, లింగేశ్వరరావుల పొలంలో డ్రోన్ ద్వారా పిచికారీ చేసే పద్ధతిని ప్రదర్శించారు. డ్రోన్ ద్వారా సమయం, మానవ శక్తి ఖర్చులు తగ్గించి పంటలను పురుగుల నుంచి రక్షించుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు చిన్నబాబు నాయక్, జేసుదాసు, బస్వరాజులు పాల్గొని డ్రోన్ విధానం ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ వ్యవసాయ విస్తరణాధికారి సురేశ్‌రెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, రైతులు గుండ్ల పండరి, జెనిగ లింగం, బిక్షపతి, అమర్‌నాథ్, జవాజీ సత్తయ్య, నాగులు, బస్వయ్య తదితరులు పాల్గొన్నారు.


ఎదులాబాద్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు






## మైనార్టీ రుణాల మంజూరు కోసం లబ్ధిదారుల ఎంపికకు క్యాంపులు

**-24మూడుచింతలపల్లిలో..25న శామీర్‌పేటలో..**
**-పాల్గొననున్న బ్యాంకర్లు, మైనార్టీ అధికారులు**

**శామీర్‌పేట, మార్చి 21, ప్రభాతవార్త** ఈ నెల 24వ తేదీన మూడుచింతలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో, 25న శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో మైనార్టీ వర్గాలకు రుణాల మంజూరు కోసం జాయింట్ ఐడింటిఫికేషన్ (లబ్ధిదారుల ఎంపిక) కోసం క్యాంపులు నిర్వహించటం జరుగుతుందని ఆయా మండలాల ఎంపిడిఓలు కెఎల్ వత్సలదేవి, జి.వాణిలు వేరువేరుగా పేర్కొన్నారు. మైనార్టీల వారు రుణాల కోసం ధరఖాస్తులు చేసుకున్న వారు 24న ఉదయం మూడుచింతలపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 11గంటలకు క్యాంపు నిర్వహించబడుతుందని పాల్గొనాలని ఎంపిడిఓ వత్సలదేవి సూచించారు. అదే విధంగ ఈ నెల 25వ తేదీన శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయంలో మైనార్టీల రుణాలు మంజూరు కోసం ఉదయం 11.30గంటలకు క్యాంపు నిర్వహించబడుతుందని ఎంపిడిఓ జి.వాణి సూచించారు. ధరఖాస్తులు చేసుకున్న మైనార్టీ వర్గాల వారు క్యాంపునకు హాజరు కావాలన్నారు. ఈ క్యాంపులలో బ్యాంకుల అధికారులు, మైనార్టీ అధికారులు పాల్గొంటున్నందున ధరఖాస్తులు చేసుకున్న వారు పాల్గొనాలని వారు కోరారు.

## కేంద్ర పథకాలపై అధికారుల నిర్లక్ష్యం

**-నిరుద్యోగ యువతకు సర్కార్ మోసం**
**-జిల్లాలో అధికారుల అవినీతికి అంతులేదు : ఎంపిపి**

**ఘట్‌కేసర్, మార్చి 21, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిరుద్యోగ యువతకు వివిధ కార్పొరేషన్ల ఉపాధి అవకాశాలను సక్రమంగా అందకుండా రాష్ట్ర ప్రభుత్వం నీరుగారుస్తుందని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ. మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువత, మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి పథకాలను రాష్ట్ర సర్కారు ప్రవేశపెట్టకుండా మోస చేస్తుందన్నారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన రూ.10 లక్షల ఋణంలో రూ.3.50 లక్షలు సబ్సీడీ ఇస్తుండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని పేర్కొన్నారు. కేంద్ర పథకాలను ప్రజలకు చేరకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఎస్‌టీ కార్పొరేషన్‌లో 333 మందికి ఋణాలు ఇవ్వాల్సి ఉండగా 190 మందికి మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. ఎస్‌సీ, ఎస్‌టీల కార్పొరేషన్ పేరిట నిరుద్యోగ యువతను మోసపూరితమైన ప్రకటనలు చేస్తూ రోడ్డుపై పడేశారని దుయ్యబట్టారు. మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి మల్లారెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అవగాహన లేకుండా అసమర్ధ జోకర్ మంత్రిగా కొనసాగుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామాలు, మున్సిపాలిటీలు, మండలాలు నిధుల లేమితో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని, సిబ్బందికి వేతనాలు కూడా ఇవ్వలేని స్థితిలో స్థానిక సంస్థల పాలన సాగుతుందని విమర్శించారు. సిసి చార్జీలను అధికారులు పంచాయతీలను బలవంతంగా వసూలు చేస్తున్నాయని, మేడ్చల్ జిల్లాలో అధికారులు అవినీతి, లంచగొండితనానికి అలవాటు పడ్డారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు అవినీతి, కుంభకోణాల ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధిచెబుతారని ఎంపిపి పేర్కొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**కొడంగల్,మార్చి 21ప్రభాతవార్త :** ప్రపంచ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ క్షయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ప్లేహైస్కూల్‌లో క్షయ రోగముపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మొదటి,రెండవ,మూడవ బహుమతులను అందించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ డీవీ.నరేష్‌రాజ్ అన్నారు.ఈ సందర్భంగా టీబీ(క్షయ) రోగం చికిత్స పర్యవేక్షకులు రాహత్ మాట్లాడుతు క్షయ రోగం అనుమానితులకు రెండు వారాలకు మించి దగ్గు,సాయంత్రం సమయంలో జ్వరం రావడం,ఆకలి మందగించడం,రోజు రోజుకు బరువు తగ్గడం తదితర లక్షణాలు కలిగి ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.క్షయవ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయితే ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించడం జరుగుతుందన్నారు.అంతేగాక అలాంటి వారికి పౌష్టిక ఆహారం తీసుకోవడానికి ప్రతినెల రూ.500 నెలకు రోగియొక్క ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించిన దృశ్యం









## టిడిపి పూర్వవైభవం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

**-టిడిపి నియోజకవర్గ ఇంచార్జి చింతకింది చక్రపాణి**




ప్రజలకు టిడిపి పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రజలకు కారపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

**ఇబ్రహీంపట్నం, మార్చి 21, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకరావడానికి ప్రతి కార్యకర్త,నాయకుడు సైనికుడిలా పనిచేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జి చింతకింది చక్రపాణి పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని గోకుల్ నాగర్ కాలనీ, పోచమ్మ బస్తీలో మంగళవారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇంచార్జి చింతకింది చక్రపాణి,తెలుగు మహిళా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మంకు ఇందిరా,రాష్ట్ర కార్యదర్శి జిలమోని రవీందర్‌లు పాల్గొన్నారు.కాలనీలోని ప్రతి ఇంటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ చేసిని అభివృద్ధి కార్యక్రమాల కారపత్రాన్ని ప్రజలకు అందజేశారు.ఈ కార్యక్రమం మున్సిపాలిటీ అధ్యక్షులు జక్క రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.భువనగిరి పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షుడు జక్క కర్ణాకర్ రెడ్డి,పెద్దంబర్‌పేట్ మున్సిపల్ అధ్యక్షుడు గోసిక గిరీశం,పిఎసిఎస్ డైరక్టర్ బొమ్మకంటటి అశోక్,నక్క మహేందర్,ఇటికల రాజారెడ్డి,శేఖర్,వీరాచారి పాల్గొన్నారు.

## పోలేపల్లిలో విజయవంతమైన పశువైద్య శిబిరం

**ఆమనగల్లు, మార్చి21, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం పోలేపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరం విజయవంతమైంది. ఆమగనల్లు మార్కెట్ యార్డు సౌజన్యంతో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, జడ్పిటీసీ అనురాధపత్యానాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పశువైద్యాధికారి విజయ్‌కుమార్ నేతృత్వంలో పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వాటికీ ఉచితంగా మందులు అందజేశారు. ఈసంధర్భంగా శ్రీనివాస్‌రెడ్డి, పత్యానాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని ముందెన్నడూ లేని విధంగా ప్రోత్సహిస్తూ దేశానికీ ఆదర్శంగా తీర్చిదిద్దుతుందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిర్వహించే సేవా కార్యక్రమాలను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. పోలెపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన రావడం అభినందనీయమన్నారు. రాబోవు కాలంలో మార్కెట్ యార్డు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మండల పశువైధ్యాధికారి విజయ్‌కుమార్, సర్పంచ్ బల్‌రామ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, ఎంపిటీసీ దోనాదుల కుమార్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమేశ నాయక్, సెక్రటరీ సరోజ, సూపర్‌వైజర్ శ్రీశైలం, సిబ్బంది వినోద్, కిరణ్, గోర్యానాయక్ తదితరులు ఉన్నారు.



రైతులకు మందులను అందజేస్తున్న చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి

## యువత సన్మార్గంలో పయనించాలి : సిఐ జాల ఉపేందర్

**ఆమనగల్లు, మార్చి21, ప్రభాతవార్త:** యువతీయువకులు వక్రమార్గానికి ఆకర్షితులు కాకుండా సన్మార్గంలో పయనించి నవసమాజ స్థాపనకు కృషి చేయాలని ఆమనగల్లు సిఐ జాల ఉపేందర్ అన్నారు. ముఖ్యంగా యువత సోషల్‌మీడియా భూతంలో ఇరుకోక్కుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ఎంచుకున్న లక్ష్యం, ఏర్పరుచుకున్న ఆశయాలను సాధించేందుకు సమాయాన్ని కేటాయించుకోవాలని. కాలయాపనకు బానిసలైతే మీ లక్ష్యం నీరుగారుతుందని ఆయన వివరించారు. నాటి నుండి నేటి వరకు ఎందరో ఆదర్శవంతులు చరిత్రలో నిలిచిపోయారని వారి జీవితసత్యాలను తెలుసుకోవలసిన బాధ్యత యువతపై ఉందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం సైబరాబాద్ పోలీస్ కళాబృందం, షీ టీం విభాగం సంయుక్త ఆధర్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, సెల్‌ఫోన్‌ల వినియోగం, సోషల్ మీడియా ద్వారా ఎదురౌతున్న సమస్యలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. పోలీస్ కళా బృందం నాటక ప్రదర్శనతో అవగాహన కల్పించారు. కాగా కార్యక్రమానికి స్థానిక సిఐ జాల ఉపేందర్, జడ్పిటీసీ అనురాధపత్యానాయక్, మండల విద్యాధికారి సర్దార్‌నాయక్, హోలి క్రాస్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌లు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు యువత సన్మార్గంపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం సిఐ జాల ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థినులకు చట్టాలు దాని అమలు తీరు పట్ల అవగాహన కల్పించారు. మహిళలకు తోడుగా నిలిచే చట్టాలను వివరించారు. అలాగే భారత రాజ్యాంగం పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కల్గిఉండాలని, మహిళల రక్షణకు షీటీంలు చేస్తున్న కృషిని ఆయన వివరించారు. అతిగా ఫోన్ల వినియోగంతో అనేక అనార్థాలు ఎదురౌతున్నాయని, విద్యార్థులు సెల్‌ఫోన్లకు బానిసలు కాకుండా పుస్తక పఠనానికి ఆకర్షితులు కావాలని సూచించారు. పాఠశాల విద్యనంతరం ఉన్నత చదువులపై అవగాహన పెంపొందించుకోవాలని సిఐ జాల ఉపేందర్ తెలిపారు. అందుకు ఉపాధ్యాయ బృందం సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, బస్టాండ్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, కళాబృందం, ఏఎస్సై ప్రమీల, షీటీం హెడ్‌కానిస్టేబుల్ హరిప్రసాద్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రేమలత, సుశీల తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న సిఐ జాల ఉపేందర్

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట గిరిజనుల ధర్నా

**ఆమనగల్లు, మార్చి21, ప్రభాతవార్త:** ఆమనగల్లు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సాకిబండతండా గిరిజనులు ఆంధోళన, ధర్నా చేపట్టారు. ధర్నాకు అఖిలపక్షం నేతలు సంపూర్ణ మద్దతు ప్రకటించి ధర్నాలో పాల్గొన్నారు. మండల పరిధిలోని సాకిబండతండా సమీపంలో నిర్వహిస్తున్న మైనింగ్ కార్యక్రమాలను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ తహశీ ల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో యువకులు, వృద్ధులు, మహిళలు, పురుషులు పాల్గొని తహశీల్దారు కార్యాల యం ఎదుట బైఠాయించి ఆంధోళన చేపట్టారు. ఈసంధర్భం గా ఆంధోళనకారులు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందికరంగా మారిన మైనింగ్ నిర్వహణను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో సైతం మైనింగ్ కార్యక్రమాలపై అభ్యం తరం వ్యక్తం చేశారని, సమీప ప్రాంతంలోని పంటపొలాలు, నివాసాలకు తీవ్ర నష్టం చేకూరుతుందని వారు తహశీల్దారు జ్యోతికి వివరించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు, గ్రామ స్థులు కండె హరిప్రసాద్, చైర్మన్ రాంపాల్‌నాయక్, గోరటి నర్సింహ్మా, శ్రీకాంత్‌సింగ్, కృష్ణ యాదవ్, కృష్ణనాయక్, రవిరా థోడ్, ఎర్రబోలు మహేశ్, నరేందర్‌నాయక్, గన్యనాయక్, రవి రాథోడ్, రమేశ్, వినోద్, దేవేందర్, గోపాల్, శివ, నరేశ్, దశర థం, శ్రీను, బాలు, విజేందర్, రాజేందర్, జయపాల్, గోపి, బాలు, శేఖర్, మహేశ్, పరివర్ధన్, గోవింద్ పాల్గొన్నారు.



ఆమనగల్లులో ఆంధోళన చేపడుతున్న గిరిజనులు




# ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పన: సర్పంచ్

ఘట్‌కేసర్, మార్చి 21,

ప్రభాతవార్త:



ఘణాపూర్ గ్రామసభలో పాల్గొన్న సర్పంచ్ గోపాల్‌రెడ్డి తదితరులు

ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పించి ప్రజా సమస్యలు పరిష్కారం చేసేందుకు పాలకవర్గం కృషి చేస్తుందని సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ అనుబంధ గ్రామం ఫకీర్‌టెక్యాలో మంగళవారం సర్పంచ్ గోపాల్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా ప్రజాసమస్యలపై చర్చించి అవసరమైన తీర్మాణాలను ఆమోదించారు. ఫకీర్‌టెక్యా తండా పేరును మార్చాలని సీతారాంనాయక్ తండాగా మార్చాలని గ్రామ సభలో స్థానికులు కోరడంతో చేతులెత్తి అందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, అంతర్గత మురికికాలువలు నిర్మిస్తున్నామని సర్పంచ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామకార్యదర్శి శశికుమార్, ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, మేడ్చల్ బిబ్లాక్ నాయకులు వేముల మహేశ్‌గౌడ్, తండానాయక్ మాలోత్ రాజు నాయక్, కార్‌బారి హుస్సేన్‌నాయక్, సొసైటీ డైరక్టర్ వర్త్య మహేందర్‌నాయక్, వార్డుసభ్యులు భాస్కర్, కాంతమ్మ, పవన్ నాయక్, కోఆప్షన్ సభ్యులు సురేశ్‌నాయక్, మాజీ వార్డుసభ్యులు జయందర్, చాందీనాయక్, శ్రీను, రాణి పాల్గొన్నారు

# జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 21, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రజలకు ఉగాది పండుగ తెలుగు నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం ఆయన పేర్కొంటూ బుధవారం ఉగాది పండుగను ప్రజలు జరుపుకుంటున్నందున తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాకు చెందిన అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో సుఖసంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాక్షించారు. తెలుగు ప్రజలకు ఉగాధి పండుగ ఎంతో ప్రాముఖ్యమని, ఈ పండుగ శద్రుచుల సమ్మేళనమని, తీపి, చేదు, వగరు, పులుపు, కలిపిన సమ్మేళనను ఉగాది పచ్చడి అని దీనిలో జీవిత భావాలను తెలిపే అనేక అంశాలు ఉన్నాయని కలెక్టర్ అన్నారు. శోభకృత్ నామసంవత్సరంలో అందరకి శుభం, మంచి జరిగి ప్రతి ఒక్కరు భోగబాగ్యాలతో ఆనందంగ,సంతోషంగ ఉండాలని కలెక్టర్ అమోయ్ కుమార్ ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## మహిళల ఆరోగ్య రక్షణకు అంగన్‌వాడి కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలి



చిరుధాన్యాలతో చేసిన వంటలను ప్రదర్శిస్తున్న దృశ్యం

కడ్తాల్,మార్చి 21

ప్రభాతవార్త :

చిన్నారులు మహిళల ఆరోగ్య రక్షణకు అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు సమిష్టి బాధ్యత తీసుకోవాలని గోవిందాయపల్లి గ్రామ రామ్‌నాయక్, సూపర్‌వైజర్ సరళాదేవి, ఎంపిడిఓ రామకృష్ణ అన్నారు. మంగళవారం కడ్తాల్ మండలం గోవిందాయపల్లి అంగన్‌వాడి కేంద్రంలో చిరుధాన్యాల పోషక విలువల గురించి వారు మాట్లాడుతూ అరిసెలు, పొంగలి, కొర్రలు, సజ్జలు, జొన్నలతో ఎన్నో వంటలు చేసుకోవచ్చని చిరుధన్యాలు ప్రతిరోజు ఆహారంలో భాగంగా తీసుకోవాలని వాటి పోషక విలువల గురించి మహిళలకు వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు నీలవేణి, మంజుల, మరుద్వతి, చిట్టి, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.













# 59, 118జిఓల అమలు పనులు వేగవంతం చేయాలి

**-మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ లింగ్యానాయక్,పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 21, ప్రభాతవార్త**
జిల్లా వ్యాప్తంగ ప్రభుత్వ ఉత్తర్వులు జిఓ 59, జిఓ 118ల అమలు పనులను వేగవంతం చేయాలని ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉత్తర్వులు 59,118జిఓలపై జిల్లా అదనపు కలెక్టర్లు, డిఆర్ఓ, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు సమీక్షా సమావేశంను కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు, నిబంధనల ప్రకారం ఇప్పటికీ ఇంకా పూర్తి కాని ధరఖాస్తులు ఉంటే వాటిని ఈ నెలాఖరు వరకు సంబంధిత అధికారులు ప్రత్యేకంగ పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. మండలాల వారీగ జిఓల అమలుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీటిని ఎప్పటికపుడు అప్‌డేట్ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు ఎంత వరకు పూర్తి చేశారు. ఎన్ని చేయాల్సి ఉందని, ఉంటే ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉంటే వెంటనే వాటిని పరిశీలించాలని ఆయన స్పష్టం చేశారు. 59కింద అర్హులుగా గుర్తించిన ధరఖాస్తుదారుల నుంచి క్రమబద్దీకరణ రుసుం విడతల వారీగ వసూల్ చేయాలని, మొదటి విడతకు చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు 118ప్రభుత్వ ఉత్తర్వులకు సంబంధించి ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన విధులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. 59, 118జిఓలకు సంబంధించి కేటాయించిన అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పర్యటించి పనులను అప్‌డేట్ చేయటంతో పాటు వివరాలను తమకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ లింగ్యానాయక్, ఆర్డీఓలు రవి, మల్లయ్య, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, సంబంధితశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులు పంపిణీ

**-పాల్గొన్న మంత్రి సిహెచ్ మల్లారెడ్డి**



శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయం వద్ద కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు,జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ప్రజాప్రతినిధులు,నాయకులు, తదితరులు

**శామీర్‌పేట, మార్చి 21, ప్రభాతవార్త**
శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం వద్ద కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి విచ్చేసి పంపిణీ చేశారు. మంగళవారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం వద్ద శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 19మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఆయన విచ్చేసి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలు ఉన్న కుటుంబాలను ఆదుకోవటానికి వివాహాల కోసం ఆర్థికంగ ఆదుకోవటానికి కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ కింద ఆర్థిక సహాయం లక్షా116రూపాయలు చొప్పున చెక్కులను అందజేస్తుందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయంను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, సర్పంచులు ఎస్.మోహన్‌రెడ్డి, ధార భాస్కర్, శామీర్‌పేట ఎంపిటిసి డి.సాయిబాబు, ఉప సర్పంచు ఎన్.రమేశ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, నాయకులు డి.బాబు, ఎం.లాలయ్య, వి.వెంకట్‌రెడ్డి, వి.నర్సింహ్మారెడ్డి, డి.నవీన్, ఎండి ఇర్ఫాన్, ఎండి అఫ్జల్‌ఖాన్, ఎం.రవి, చాంద్‌పాష, పవన్, మురళి, యాదగిరి, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిఇఓ విజయకుమారికి జాతీయ స్థాయి ఇన్నోవేషన్ అవార్డు

**-డిఇఓను సన్మానించిన టిఆర్ఎస్ఎంఏ (ట్రెస్మా) అధ్యక్ష,కార్యదర్శి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 21, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయకుమారికి జాతీయ స్థాయి ఇన్నోవేషన్ అవార్డు రావటంతో మేడ్చల్ జిల్లా ట్రెస్మా అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, కార్యదర్శి జె,నాగరాజు, పలువురు కమిటీ ప్రతినిధులు పాల్గొని ఆమెను సన్మానించి అభినందించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ట్రెస్మా జిల్లా కమిటీ కోరటంతో డిఇఒ విజయకుమారి విచ్చేశారు. ఈ సందర్భంగ డిఇఒ విజయకుమారిని వారు సన్మానించి అభినందనలు తెలియజేశారు. సన్మానించి అభినందించినందుకు డిఇఒ వారికి దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కుత్బుల్లాపూర్, ఉప్పల్, బాచుపల్లి గండిమైసమ్మ మండలాల నుంచి ట్రెస్మా అధ్యక్షులు, కార్యదర్శిలు, కోశాధికారిలు, కరస్పాండెంట్స్ ఎ.వనజ, జోషి, సాంబశివరావు, ప్రవీణ్, అ ట్రెస్మా పలువురు ప్రతినిధులు, కరస్పాండెంట్స్ పలువురు పాల్గొని సన్మానాలు చేసి అభినందనలు తెలియజేశారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద డిఇఒ విజయకుమారిని సన్మానించి అభినందించిన జిల్లా ట్రెస్మా అధ్యక్షులు శివరాత్రి యాదగిరి,కార్యదర్శి జె.నాగరాజు, పాల్గొన్న తదితరులు




## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యం

### -కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాబిషేకం నిర్వహిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, మార్చి 21. ప్రభాతవార్త ః**
మహిళలు ఇంటికే పరిమితం కాకుండా స్వంత కాళ్ల మీద నిలబడి ఆర్థికాభివృద్ధి సాదించినప్పుడే దేశంలో ముందంజలో ఉంటుందని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి ముందుగా సెర్ఫ్ ఉద్యోగులకు పేస్కేల్ చేసినందుకు గాను సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మట్లాడుతూ మహిళలు పని చేసినప్పుడు కుంటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుని దేశం పురోగతి సాధిస్తుందని తెలిపారు. చైనాలో ప్రతి మహిళ పని చేస్తున్నందున ఇప్పుడే ప్రపంచంలోనె ఆ దేశం అన్ని విదాల దూసుకుపోతున్నదని తెలిపారు. ఇంటిలో అన్ని పనులు చేసుకుంటున్న మహిళలు ఆర్థిక అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు. పొదుపు సంఘాల మహిళలు గ్రూపులల్లో తీసుకున్న రుణాలను ప్రతి నెల చెల్లిస్తూ ఆదర్శంగా నిలిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పొదుపు సంఘాల మహిళలు నేడు దేశంలోని ఇతర రాష్ట్రాల వారికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కష్టపడి పని చేసుకుని అన్నింటా ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, ఎంపిడిఓ పద్మావతి, డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి, మేడ్చల్, డబిల్‌పూర్ పిఎసిఎస్ చైర్మన్‌లు రణదీప్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

## వరుసగా ఆరు ఇండ్లలో చోరీ

### -నగదు అపహరణ

### -తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్

### -ఒకే ఒకడు చోరీకి పాల్పడినట్లు సీపీ కెమరాల్లో ఆనవాళ్లు

**మేడ్చల్, మార్చి 21. ప్రభాతవార్త ః**
వరుసగా ఆరు ఇండ్లలో చోరీకి పాల్పడిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలోని కేఎల్‌ఆర్ వెంచర్‌లో సోమవారం రాత్రి దొంగతనాలు జరిగాయి. వెంచర్‌లోని సెకండ్ ఫేజ్, శ్రీ కాలనీలో సోమవారం తెల్లవారు జామున నిద్ర లేచిన అనంతరం తలుపులు తెరుచుకోకపోవడంతో ఎంటని చూడగా పక్క ఇంట్లో చోరీ జరిగింది. ఇలా వరుసగా ఆరు ఇండ్లలో చోరి జరిగింది. అదే విదంగా ఒక బూటిక్ షాప్‌లో కూడ చోరీకి పాల్పడి నగదును అపహరించాడు. చోరీ జరిగిన ఇండ్లన్ని తాళం వేసి ఉన్నవి కావడం విశేషం. చోరికి పాల్పడే దొంగ టార్గెట్ చేసుకున్న ఇండ్ల పక్కకు ఉన్న ఇండ్లకు బయట నుంచి గొళ్లేం పెట్టి చోరికి చేశాడు. చోరీ జరిగిన అనంతరం సీసీ కెమరాల్లో రికార్డును పరిశీలించగా ఒకే ఒక్కడు చోరీ చేసినట్లు ఆనవాళ్లు కనపడ్డాయి. దీంతో స్థానికులు తీవ్ర బయబ్రాంతులకు గురవుతున్నారు. పోలీసు నిఘ సక్రమంగా లేకనే చోరిలు జరుగుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. దొంగతనాల వివరాలను తెలియజేయడంతో పోలీసులు జాప్యం చేస్తున్నారు. ఇంటి యజమానులు లేకపోవడంతో ఎంత మొత్తం చోరీ జరిగిందో తెలియలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





